గురువారం : 11/06/2009

పాత సంచికలు | ఈ-పేపర్ | క్లాసిఫైడ్స్ | మై ప్రొఫైల్ | రిజిస్టర్ | లాగిన్

సాక్షి





Fire Fox users download the font

సెర్చ్

హోమ్
ప్రపంచం
జాతీయం
రాష్ట్రీయం
జిల్లాలు
స్పోర్ట్స్
సినిమా
ప్రవాస భారతం
గ్యాలరీ
అభిప్రాయం
బిజినెస్
ఫ్యామిలీ
విద్య
బుల్లితెర
ఆదివారం
వాతావరణం
పుడమితల్లి
వ్యవ'సాయం'
కార్టూన్
బ్లాగ్స్
సండే క్లాసిఫైడ్స్
పెళ్ళిచూపులు
ఈ - పేపర్

హోమ్ > వివరాలు

# విరాళాలకై స్పందన క్రికెట్ టోర్నమెంట్



బ్లూమింగ్టన్: పేద విద్యార్థులకు సహాయమందిస్తున్న అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ 'స్పందన ఫౌండేషన్' విరాళాల సేకరణ కోసం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించింది. బ్లూమింగ్టన్-నార్మల్ జంట నగరాల్లో నిర్వహించిన ఈ టోర్నీలో 16 జట్లు పాల్గొన్నాయి. యోధాస్, ఏసీసీ జట్ల మధ్య జరిగినఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా జరిగింది.

విజేతలయిన యోధాస్ జట్టుకు స్పందన ఫౌండేషన్ ముఖ్య సలహాదారు రావు దువ్వూరి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన ఏసీసీ టీమ్‌కు రాజేంద్ర జోషి, యువరాజ్‌లు



జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. స్పందన ఫౌండేషన్ చేపట్టే సేవాకార్యక్రమాల ద్వారా తమ గ్రామాలకు, పాఠశాలలకు, విద్యార్థులకు సహయమందించాలని ప్రముఖులు కోరారు.

ఈ క్రికెట్ టోర్నీ ద్వారా సమకూరిననిధులతో 100 మంది పేద విద్యార్థులకు సహాయం అందించనున్నామని ముఖ్య కార్యనిర్వహనాధికారి రవీందర్ మైల తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా ఈ సంవత్సరం 3 వేల మందిపైగా విద్యార్థులకు సహాయమందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని స్పందన ఫౌండేషన్ ప్రతినిధి గోవర్ధన్ గాల్పల్లి చెప్పారు.

Back to Listing Page

(0) Comments so far

కామెంట్స్

Post Your Comments:

Submit







www.yupptv.com
Ads by Google